


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## నేడు నిరుద్యోగులకు అవగాహన సదస్సు

**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల నిరుద్యోగ యువతి యువకులు నేడు నిర్వహించే నిరుద్యోగ అవగాహన సదస్సుకు ఆసక్తిగల వారు వెళ్లాలని తలకొండపల్లి మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం 11గంటలకు ఆమనగల్లు మండల కేంద్రంలోని రైతువేదిక సమావేశపు హాల్ వద్ద అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.రంగారెడ్డి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఈ సమావేవానికి హాజరై వుతారని ,ప్రధానమంత్రి స్వయం ఉపాధి కల్పన పథకం,ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయా రీ సంస్థల పథకం,ద్వారా నిరుద్యోగులను గుర్తించి శిక్షణ ఇస్తారని ఆసక్తి గల వారు హాజరు కావాలని ఆయన కోరారు.

**18న సర్వసభ్య సమావేశం :** తలకొండపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 18న ఉదయం 10 : 30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షురాలు అధ్యక్షత నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు,తమనివేధికలతో హాజరు కావాలని అందరూ ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్ విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెలంగాణలో గ్రంథాలయాల వ్యవస్థ బలోపేతం

**ఇబ్రహీంపట్నం, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో గ్రంథాలయాలను బలోపేతం చేయడంలో కేసిఆర్ ప్రభుత్వం చ్యలు చేపట్టిందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచాల మండల కేంద్రంలో రూ.33లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవనాన్ని బుధవారం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పరిశిలించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్,సర్పంచ్ జగన్ రెడ్డి,లైబ్రెరియన్‌లు సత్యనారాయణ, శ్రీకాంత్, శ్రీరాంరెడ్డి, యాదయ్య,సింగిల్ విండో చైర్మన్ పుల్లారెడ్డి,వైస్ చైర్మన్ భద్రమోని యాదయ్య,మహేందర్ తదితరులున్నారు.



నూతన గ్రంథాలయ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..జరభద్రం

### -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

పండుగ సంతోషంలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ఇతర గ్రామాలకు పట్టణాలకు ప్రయాణాలు చేస్తూంటారు.ఇదే అదనగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కోటి రెడ్డి ప్రజలు సూచించారు.బుధవారం ఎస్పీ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ దృష్యా చోరీల నియంనరతణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు.ద్విచక్రవాహనాలు కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి రోడ్డుపై నిలుపరాదని బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని తమతోపాటే తీసుకెళ్లాలని అన్నారు.సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యేక్షంగా చూసుకునే వీలుంటందని ప్రజులు ఇండ్లలో నుండి బయలు దేరే ముందు గ్యాస్ సీలిండర్‌ను తప్పనిసరిగా ఆఫ్ చేసుకోవాలని పలు సూచనలు సలహాలను సూచించారు.తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్‌లను సెల్ ఫోన్‌లో ఉంచుకోవాలని అనుమానాస్పందంగా తమ వీదుల్లో తిరిగే కొతనత వ్యక్తుల కదలికలపై 100 డయల్‌కు సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చుని సంతోష కరమైన పండుగను ముందస్తూ జాగ్రత్తలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు : ఎంపిడిఓ

### 18న అలియాబాద్, మురహరిపల్లి గ్రామాల్లో ప్రారంభం

**శామీర్‌పేట, జనవరి 11, ప్రభాతవార్త**

రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 18వ తేదీన శామీర్‌పేట మండలంలోని ముందుగా అలియాబాద్‌లో, మురహరిపల్లి గ్రామాల్లో ప్రారంభం అవుతుందని శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణి పేర్కొన్నారు. ఆ తరువాత మిగతా గ్రామాల వారీగ కంటి వెలుగు శిబిరాల నిర్వాహణ తేదీలు ఖరారు జరిగినట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు గ్రామ కార్యదర్శిలు అవగాహణ కల్పించాలని శామీర్‌పేట మండల ఎంపిడిఓ జి.వాణి సూచించారు. ఆమె ఈ సందర్భంగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శిలు సమన్వయంతో ఉంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నందున దీనికి సంబంధించి ముందుగానే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అలియాబాద్,మురహరిపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. అలియాబాద్‌లో ఈ నెల 18నుంచి ఫిబ్రవరి 17వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఆ తరువాత బాబగూడ గ్రామంలో ఫిబ్రవరి 20వ తేదీ నుంచి 23వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. బొమ్మరాసిపేట్ గ్రామంలో ఫిబ్రవరి 24నుంచి మార్చి9వ తేదీ వరకు జరుగుతుందన్నారు. లాల్‌గడిమలక్‌పేట్‌లో మార్చి 10వ తేదీ నుంచి ఏప్రిల్ 4వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. మజీద్‌పూర్‌లో ఏప్రిల్ 6వ తేదీ నుంచి 18వరకు శిబిరం జరుగుతుందని అన్నారు. మురహరిపల్లిలో ఈ నెల 18, 19 తేదీలలో కంటి వెలుగు శిబిరం జరుగుతుందని ఎంపిడిఓ వివరించారు. పొన్నాల్ గ్రామంలో మార్చి 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు శిబిరం నిర్వహించటం జరుగుతుందన్నారు. శామీర్‌పేట గ్రామంలో ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 17వరకు శిబిరం నిర్వహించటం జరుగుతుందన్నారు. తుర్కపల్లిలో ఫిబ్రవరి 20నుంచి మార్చి 10వరకు శిబిరం జరుగుతుందన్నారు. యాడారం గ్రామంలో మార్చి 13 నుంచి 17వ తేదీ వరకు కంటి వెలుగు శిబిరం జరుగుతుందని ఆయా గ్రామాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవగాహన కల్పించాలని, ముమ్మరంగ ప్రచారం చేయాలని విజయవంతం చేయాలని ఎంపిడిఓ జి.వాణి సూచించారు. శిబిరాలు నిర్వహించే చోట టెంట్, కుర్చీలు,మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో శిబిరాలకు ముందుగానే కంటివెలుగు కోసం టాంటాం వేయించాలని ఆమె సూచించారు. ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఏర్పాట్లు చూడాలని ఆమె సూచించారు.

## అనుమతి లేకుండా నిర్మాణాలు చేయకూడదు

**ఘట్‌కేసర్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి పొందకుండా నిర్మాణాలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎన్‌ఫ్‌సీనగర్ చౌరస్తా, దత్తాత్రేయనగర్‌లలో బుధవారం ఆయన అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. హెచ్‌ఎండిఏ, మున్సిపల్ నుంచి అనుమతి పొందకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఆయన వచ్చి పరిశీలించారు. అనుమతి లేకుండా కట్టడాలు చేయకూడదని కమీషనర్ నిర్మాణదారులను హెచ్చరించారు. నిబంధనలను పాటించకుండా నిర్మాణాలు చేపడితే చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.




దత్తాత్రేయనగర్‌లో నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డి

# దేశానికే ఆదర్శం తెలంగాణ

### -అభివృద్ధిలో అగ్రగామి -హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూ మండలంలోని లాల్‌పహాడ్‌లో గల ఎస్ ఎస్ గార్డెన్‌లో కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలోని 46మందికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఆర్‌డిఓ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హోంశాఖ మంత్రి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు ఎంతో మంది అవహేళన చేశారని అన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న హోంమంత్రి

రాష్ట్రం ఏర్పాటు అయితే చీకటి అలుముకుంటుందని అన్నారు. కాని రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత 24గంటల విద్యుత్‌ను అందించినట్లు పెర్కోన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా సౌకర్యాలు కల్పించి వారికి అండగ నిలిచిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడ లేరని దీమా వ్యక్తం చేశారు. వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు, చేనేత కార్మికులకు పించన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి సమస్య తలెత్తకుండ మిషన్ భగీరథ నీటినని అందిస్తున్నట్లు వివరించారు. మిషన్ కాకతీయ ద్వార రాష్ట్రంలోని చెరువులకు బాగ చేయించినట్లు తెలిపారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ప్రసవం సమయంలో ఆడ బిడ్డలకు ప్రోత్సహం అందించి కేసీఆర్ కిట్టు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రస్తుతం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణెష్, ఎంపిడిఓ మహెష్‌బాబు, తహసీల్దారు విజయ్‌కుమార్, జడ్పిటీసీ బంగారు స్వరూప, పీఏసీఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధం చేయాలి

### ..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 11, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్‌ఆగస్త్యలు సూచించారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశంను వారు నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగ నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగ నిర్వహించాలన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించటం జరుగుతుందన్నారు. దీని కోసం కలెక్టరేట్ ప్రాంగణంలో వేదిక, బారికేడ్స్ కలెక్టరేట్‌లోపల, బయట ఇబ్బందులు లేకుండ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీసు గౌరవవందన స్వీకారం ఉంటుందని బందోబస్తు వివరాలను వారు వివరించారు. అధికారులకు అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని, వేడుకలను విజయవంతంగ నిర్వహించటానికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్లు నర్సిహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్యలు వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ లింగ్యానాయక్, పేట్‌బషీరాబాద్ ఎసిపి రామలింగరాజు, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, జిల్లా వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య,పాల్గొన్న జిల్లా అధికారులు

## హైవేపై ఆక్రమణలను ఉపేక్షించేది లేదు

### -మున్సిపల్ కమిషనర్ వీరేందర్

### -ట్రాఫిక్ సీఐ శ్రీశైలం యాదవ్ ఫిర్యాదు మేరకు ఆక్రమణల తొలగింపు



హైవేపై అక్రమ నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ శాఖ

**కొత్తూర్, జనవరి 11, ప్రభాతవార్త :**

కొత్తూర్ పురపాలిక నేషనల్ హైవే 44 పక్కన బావర్చి హోటల్ పరిసర ప్రాంతాల్లో హూటల్ ముందు అక్రమంగా షెడ్లు ఏర్పాటు చేసి చిరు వ్యాపారులకు రోజువారి కిరాయికి ఇవ్వడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సీఐ కొత్తూర్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో వారికి సమాచారం అందించి అక్రమ షెడ్లను తొలగించాలని షాప్ యజమానులకు తెలిపారు. అయినాఆ కూడా వారు స్పందించకుండా అలాగే ఉండడంతో బుధవారం ఆక్రమణల తొలగింపుకు కొత్తూర్ మున్సిపల్ కమిషనర్ వీరేందర్ నేషనల్ హైవే 44పై బావర్చి హూటల్ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన షెడ్లను జేసీబీ సహాయంతో తొలగించారు. నేషనల్ హైవే 44పై బావర్చి పరిసర ప్రాంతాల వ్యాపారులు రోడ్డును పూర్తిగా ఆక్రమించి పాన్ డబ్బాలు, జ్యూస్ సెంటర్లు, చాయ్ బండిలు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాలు వెళ్లడానికి కూడా స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ట్రాఫిక్ సీఐ శ్రీశైలం యాదవ్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ అక్రమణలను తొలగింపును చేపట్టారు. ఈ తొలగింపులో సీఐ బాలరాజ్, కానిస్టేబుల్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మేడ్చల్‌ను సందర్శించిన లడక్ ప్రాంత ప్రజాప్రతినిధులు

**మేడ్చల్, జనవరి 11. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వివిద పథకాల గురించి, జిల్లా, మండల స్థాయిలో జరిగే పరిపాలన గురించి తెలుసుకోవడానికి లడక్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎక్జిక్యూటీవ్ సభ్యులు బధువారం మేడ్చల్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మేడ్చల్‌లో గల జిల్లా పరిషత్, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులను కలువగా అధికారులు పరిపాలన గురించి వివరించారు. అనంతరం మండలంలోని మునీరాబాద్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, సీఈఓ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఎంపిడిఓ పద్మావతి, ఎంపిఓ వినూత్న, మునీరాబాద్ సర్పంచ్ గణేష్, బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు రాగజ్యోతి, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మునీరాబాద్‌లో సందర్శించిన సభ్యులు

## సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి మధుకర్

**మర్పల్లి జనవరి 11 ప్రభాతవార్త :**

గ్రామాల్లో నెలకోన్న వివిధ సమస్యలను వివిధ శాఖల అధికారులు స్పందించి వెంటనే పరిష్కారం చేయాలని ఎంపీపీ బట్టు లలిత జడ్పిటీసి మధుకర్‌లు అధికారులను కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లలిత రమేశ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని కొందరు సర్పంచ్‌లు సభాదృష్టికి తేగా వారం రోజుల్లో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జడ్పిటీసి మదుకర్ ఐసిడిసి అధికారిని కోరారు. విద్యా శాఖలో తొలిమెట్టు కార్యక్రమం చాలా బాగుందని మన ఊరు మన బడి కింద 17 పాఠశాలకు నిధులు మంజూరి జరిగాయని పనులు చురుకుగా జరుతున్నాయని ఎంఇఒ తెలిపారు. ఏడు పాఠశాలకు నిదులు మంజూరి జరిగి టెండర్లు పిలిసినఎవ్వరు ముందుకు రావడంలేదని తెలిపారు. పాఠశాలల్లో విద్యాభ్యాసం కొరవడిందని ఎంతమంది ఉపాద్యాయుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారో తెలుపాలని జంశదాపూర్ సర్పంచ్ అన్నారు. భూ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఎంపిటీసి బాల్‌రెడ్డి తాసిల్దార్‌నుకోరగా సమస్యలు ఎవైన ఉంటే తనధృష్టికి తేవాలని తెలిపారు. అసైన్డ్ భూములు ఒకరి పేరున పట్టాలు ఇస్తారు కాని అన్నదమ్ములకు పంచరని తమాశిల్దార్ శ్రీదర్ తెలిపారు గ్రామాల్లో లూజ్ విధ్యత్ వైరింగ్ ని వేంటనే సరి చేయాలని ట్రాన్స్‌ఫార్మర్ లకు కంచేలు వేసి మూగ జివల ప్రాణాలను కాపాడలని జడ్పిటిసి మధుకర్ రైతు సంఘం అధ్యక్షులు నాయబ్‌గౌడ్ ట్రాస్-కో ఎఇ ని కోరారు.పిల్లిగుండ్లా,గుండ్లామర్పల్లి లో మిషన్ భగిరధ నిళ్ల రావట్లే అని ఆ గ్రామ సర్పంచ్ మల్లేష్ అన్నారు. మండల కేంధ్రంలో మిషన్ భగిరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని.సిసి రోడ్లు త్రోవ్వి పనులు చేయడం లేదని జడ్పిటిసి మిషన్ భగిరథ డిఇ ధృష్ఠి కి తిసుకేల్లారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ఆగయని త్వరలో పనులు పుర్తి చేస్తామని వారు అన్నారు. పలు శాఖలపై సమిక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోఅప్షన్ సభ్యులు సోహేల్,ఎంపి.డిఓ మహేష్ కుమార్,ఎంఇఓ విధ్యసాగర్,ఎపిఓ రాంరెడ్డి,విఠల్,మధు, పలు శాఖల ఎఇ లు అధికారులు ఎంపిటిసిలు సర్పంచ్ లులెంపిడిఓ కార్యలయ సిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీవారి ఆలయంలో ధనుర్మాస పూజల్లో పెరిగిన భక్తుల రద్దీ



ధనుర్మాస పూజలకు తరలివచ్చిన భక్తులు

**కొడంగల్,జనవరి 11ప్రభాతవార్త**

కొడంగల్ శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజల్లో భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుంది.నెలరోజుల పాటు వైభవంగా కొనసాగుతున్న ధనుర్మాస పూజల్లో ప్రతి రోజు వేకువజామున సుప్రభాత సేవతో మొదలుకొని తిరుప్పావై పారాయణం నిర్వహిస్తున్నారు.ఈనెల 14తో గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస పూజలు ముగియనున్నాయి.ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవల్లో పాల్గొంటున్నారు.ఆలయంలో బుధవారం ఆలయ పండితులు ధరూరీ శ్రీనివాసాచార్యులు ధనుర్మాస పూజల విశిష్టతను భక్తులకు తెలియజేశారు.అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందించారు.

## నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే క్రిమినల్ కేసులు : ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,జనవరి 11ప్రభాతవార్త**

నెంబర్ ప్లేట్‌లు లేకుండా వాహనాలు నడిపినా,ట్యాంపరింగ్ చేసినా క్రిమినల్ కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి(ఐపీఎస్) ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం పట్టణ శివారులోని చిట్లపల్లి తండాకు వెళ్ళే జంక్షన్‌లోని జాతీయ రహదారిపై నాకాబంధీ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెండింగ్ చాలాన్‌లు గల 23 వాహనాలకు సంభందించి రూ.10,500 ద్విచక్ర వాహనాదారులతో కట్టించారు.అలాగే సరైన దృవపత్రాలు లేని 38 వాహనాలకు చాలాన్‌లు విధించడం జరిగిందన్నారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడుతున్న వారికి బ్రీత్ అనలైజర్‌తో తనిఖీలు చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.అనంతరం ఎస్సై రవిగౌడ్ మాట్లాడుతు వాహనదారులు నెంబర్ లేకున్నా,నెంబర్ ట్యాంపరింగ్ చేసినా చర్యలు తప్పవన్నారు.కొంతమంది వాహనాల తనికీల సమయంలో నెంబర్ ప్లేట్‌లు లేకుండా చాలాన్‌ల నుంచి తప్పించుకునేందుకు గాను అలాగే నెంబర్ ట్యాంపరింగ్ చేసి నేరాలు చేసి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి వారిపై క్రిమినల్ కేసుల నమోదుతో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఉన్నారు.

## భూ కబ్జాలు, అక్రమాల్లో ఇరుక్కపోయిన బిజెపి నాయకులా మాపై ఆరోపణలు చేసేది?

### - రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

**మహేశ్వరం, జనవరి 11, (ప్రభాతవార్త) :**

రంగారెడ్డిజిల్లా మహేశ్వరం మండల పరిధిలోని కొంగరకూర్ద భూముల వివాదాన్ని తమకు అంటగట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించే బీజేపీ నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని రాజకీయా లబ్ధి కోసం స్వప్రయోజనాలు చేస్తున్న బీజేపీ నాయకులకు తక్షణమే తగిన గుణపాఠం చెబుతామని దమ్ము, ధైర్యాంఉంటే ఆరోపనలు చేసే నాయకులు ముందుకు రావాలని రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డితో పాటు మహేశ్వరం,తుక్కుగూడ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సవాల్ విసిరారు. రాజకీయంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఎదుర్కొలేక కుతంత్ర రాజకీయాలకు తెర లేపితే సహించే పరిస్థితి లేదని కార్తీక్‌రెడ్డి కుండ బద్దలు కొట్టినట్లు స్పష్టం చేశారు. రాజకీయాల్లో దమ్ము, ధైర్యాం ఉంటే బీజేపీ నాయకులు సంక్షేమ అభివృద్ధి కార్యాక్రమాల్లో పోటీ పడాలి తప్ప, ఏదో లేనిపోని కుట్ర రాజకీయాలకు పూనుకుంటే బీజేపీ నాయకులు చేస్తున్న కుట్ర, కుతాంత్ర రాజకీయాలు, అవినీతి అక్రమాలను ప్రజలే బహిర్గతం చేసే పరిస్థితులు దగ్గర పడ్డాయని కందుకూరు, మహేశ్వరం మండలాల్లో బీజేపీ నాయకులు చేస్తున్న అక్రమాలు, అవినీతిపై ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులు గుర్తు చేశారు. కేవలం రియల్ ఎస్టేట్ కోసం రాజకీయం చేస్తున్న బీజేపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని కార్తీక్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ నాయుకులు తీవ్రంగా విమర్శించారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి పై, ఆమె కుమారుడు కార్తీక్‌రెడ్డి పై కొంత మంది బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ బుధవారం తుక్కుగూడలో కార్తీక్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీజేపీ నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. కొన్ని యూటుబ్ ఛానళ్లు, డిజిటల్ ప్రింట్ మీడియాలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుటుంబంపై భూ అక్రమాలు, అవినీతిపై ఆరోపణలు చేయడం పట్ల బీఆర్‌ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది డిజిటల్ ప్రింట్ మీడియా, యూటుబ్ ఛానళ్లు జర్నలిజాన్ని తూకానికి వేలం వేస్తున్నాయని అలాంటి యూటుబ్ ఛానళ్లు, డిజిటల్ ప్రింట్ మీడియా కథనాలను ప్రజల నమ్మే పరిస్థితిలో లేరని వారికి అలాంటి తప్పుడు కథనాలను ప్రచురిస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పడానికి పార్టీ నాయకులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ విషయాన్ని గమనించి డిజిటల్ ప్రింట్ మీడియా, యూటుబ్ ఛానళ్ల కథనాలు ప్రచురించే ముందు వాస్తవాలను పరిగణలోకి తీసుకోవాలని లేకపోతే మున్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని కార్తీక్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. వాస్తవాలను పక్క దారి పట్టించి తన కుటుంబంపై లేనిపోని అవినీతి ఆరోపణలు వేసి బజారుకు ఈడిచ్చే ప్రయత్నాలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కార్తీక్‌రెడ్డి మండిపడ్డారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి

కొంగరకూర్దులోని భూముల అవినీతిపై సబితాఇంద్రారెడ్డి సమగ్ర విచారణాకు ఆదేశించారని ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు, రాచకొండ సీపీకి కూడ ఒక నివేదికను పంపిచండం జరిగిందని కార్తీక్‌రెడ్డి గుర్తు చేశారు. భూ కబ్జాలకు ఒక వ్యక్తి మృతికి కారణమైన బీజేపీ నాయకుడు బెయిల్ వచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తూ రాజకీయల లబ్ధి కోసం ఇలాంటి విమర్శలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మహేశ్వరం నియోజకవర్గం కోసం గత కొన్ని సంవత్సరాలుగా అనేక సంక్షేమాభివృద్ధి పనులు తీసుకొచ్చిన ఘనత మంత్రి సబితాఇంద్రారెడ్డికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భవానివెంకట్‌రెడ్డి, తుక్కుగూడ మాజీ సర్పంచి సీనియర్ పార్టీ నాయకుడు నర్సింహారెడ్డి, తుక్కుగూడ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు జెల్ల లక్ష్మయ్య, రావిరాల మాజీ సర్పంచి సురేష్, బి.జైపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ ఆర్.ఆర్.సుమన్, రవీనాయక్, శ్రీనివాస్‌గౌడ్, సామూల్ రాజ్, పద్మ, సప్పిడి రాజు, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నందిగామగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-తొమ్మిదవ వార్డులో సిసి నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్**



తొమ్మిదవ వార్డులో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

**నందిగామ జనవరి11,ప్రభాతవార్త :**
గ్రామంలోని అన్ని కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పించి స్వచ్ఛ నందిగామగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం నందిగామ గ్రామ పంచాయతీలోని తొమ్మదవ వార్డులో గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...కాలనీలో ఇరుకుగా ఉన్న సందులను,గొందులను విస్తరించడం కోసం అందరూ సహకరించినందుకు కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో సమస్యలను పరిష్కరిస్తూ,రోడ్లను విస్తరించి సౌకర్యవంతంగా సిమెంట్ రోడ్లు వేయించిన సర్పంచ్ వెంకట్ రెడ్డికి వార్డు సభ్యుడు బుడ్డగొల్ల ఈశ్వర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు బి.శ్రీనివాస్ రెడ్డి,నెరేళ్ల బాల్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు నెరేళ్ల దామోదర్ రెడ్డి,కుమ్మరి నర్సింహ్మ,ఆర్ఎంపి డాక్టర్ రవి,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు కమిటీ మాజీ అధ్యక్షుడు దశరథ్ నాయక్ తల్లి మృతి

**-పరామర్శించిన పలువురు నాయకులు**

**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని బల్సులపల్లి తండాకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయక్ తల్లి నేనావత్ జముక (92 ) బుధవారం ఆల్రకుంట తండాలోని తన అన్న గుండె నాయక్ స్వగృహంలో మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు నాయకులు దశరథ్ నాయక్ సోదరులు గుండె నాయక్,రాజు నాయక్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తల్లి జముక మృతి చెందాటం కుటంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. పరామర్శించిన వారు.. ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహా,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, వైఎస్ఆర్సిపి తాలూకా నాయకులు చీమల అర్జున్ రెడినడ,గడ్డమీద తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్,వెంకట్రావుపేట సర్పంచ్ హైమావతి రమేష్, గట్టుఇప్పలపల్లి సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,తలకొండపల్లి మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,ఎంపిటిసిలు సరిత గణేష్, హెమ్లా నాయక్,రాములు నాయక్,సింగల్ విండో డైరెక్టర్ శిరీష కృష్ణయ్య, మాజీ సర్పంచ్‌లు పద్మ హింలాల్ నాయక్,శంకర్,నాయకులు మండల కృష్ణయ్య,బిమ్లాల్ నాయక్,జంగయ్య,వెంకటయ్యలు మృతురాలికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యార్థి చదువుకు ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన కాలే అక్షయ కల్వకురినత న్యాయర కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది దింతో ఆర్థిక ఇబ్బందులతో సతమవుతుండడంతో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను కలవడంతో ఆయన వారి ఫీజు కోసం చెక్కును జడ్పిటిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి,వెల్జాల గ్రామ ఉప సర్పంచ్ అజీజ్,తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన కల్వకోలు జంగమ్మ మృతి చెందాడంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సంగీతా శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుయజేస్తూ 3వేల రూపాయలను అందజేశారు. అదే విధంగా జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహమాన్ ఒక వేయ్యి రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,శ్రీరామ్ కల్వకోలు మనెమ్మ, నాయకులు బందులాల్,ఆంజనేయులు,రవి,తదితరులు పాల్గొన్నారు.

## హిప్పో క్యాంపస్‌గా మారనున్న..నాట్కో హైస్కూల్

**-కొత్త యాజమాన్యానికి బాధ్యతలు అప్పగింత**

**నందిగామ జనవరి11,ప్రభాతవార్త :**
నందిగామ మండలం రంగాపూర్ గ్రామ శివారులో నాట్కో ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో నిర్వహిస్తున్న నాట్కో హైస్కూల్ ఇక మీదకు హిప్పో క్యాంపస్‌గా మారబోతుంది. గత సుమారు 28 సంవత్సరాలుగా విద్య,వైద్య,ఉపాధి రంగాలలో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన నాట్కో ట్రస్ట్ సేవలు పేరెన్నికగన్నది. నందిగామ-కొత్తూరు ఉమ్మడి మండలాల ప్రజలు,విద్యార్థులు ఈ సంస్థ ద్వారా లబ్ధిపొందిన వారు లేరంటే అతిశయోక్తి లేదు. ఆర్థిక పరిస్థితి లేక చదువుకునే స్థోమత లేక నిరాశ్రయులైన ఎంతోమంది నిరుపేద పిల్లలకు నాట్కో హైస్కూల్ సరస్వతి తల్లి ఒడిలో ఓనమాలు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్ది దేశ,విదేశాలలో రాణించేందుకు ప్రగతికి బాటలు వేసింది. ఇన్నాళ్లు నాట్కో హైస్కూల్ చదువులమ్మ ఒడిలో విద్యాబుద్ధలు నేర్చుకుంటున్న తమ పిల్లల గురించి గొప్పగా చెప్పుకునే విద్యార్థుల తల్లిదండ్రులు నాట్కో స్కూల్ మారుస్తూ హిప్పో క్యాంపస్ యజమానులకు అప్పగించడంతో మా పిల్లల భవిష్యత్ ఎమవుతుందోనని ఒకింత ఆందోళనలో పడ్డారు. బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేసి హిప్పో క్యాంపస్ యజమానులకు నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు చెంద్రశేఖర్,రాంబాబు,హైస్కూల్ ప్రిన్స్‌పాల్ సూర్యనారాయణ రావులు పరిచయాలు ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు కానున్న హిప్పో క్యాంపస్ ఎప్రిల్ 2023 నుండి ఆకాడమిక్ ప్రారంభం కానుందని చెప్పారు. అప్పటి నుండి హిప్పో క్యాంపస్ విద్యావిభాగం ,పరిపాలన విభాగం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఎది ఏమైన మంచి పేరుప్రఖ్యాతలున్న నాట్కో ట్రస్ట్ అర్ధాంతరంగా నాట్కో హైస్కూల్‌ను హిప్పో క్యాంపస్ యజమానులకు బాధ్యతలు అప్పగించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



హిప్పో క్యాంపస్‌గా మారనున్న నాట్కో హైస్కూల్

# దేవరయాంజాల్ దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

**-పాల్గొన్న టాస్క్‌ఫోర్సు టీమ్ అధికారుల బృందం**
**-దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని హెచ్చరించినా ఆగని వైనం**
**-సర్వేనెంబర్ల వారీగ సమగ్ర విచారణ జరపాలి**
**-కబ్జాలను అరికట్టి, దేవాలయ భూములను కాపాడాలి**



దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలను జెసిబిలతో కూల్చివేసిన దృశ్యం



దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలో పాల్గొని మాట్లాడుతున్న దేవాలయ, రెవెన్యూ,మున్సిపల్ అధికారుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 11, ప్రభాతవార్త**
దేవరయాంజాల్‌లోని దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలను గుర్తించి వాటిని అధికారులు దాడులు నిర్వహించి జెసిబితో కూల్చివేశారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లోని దేవాలయ భూములు సర్వేనెంబరు 706,707. 710, 697, మరొక సర్వేనెంబర్‌లోని దేవాలయ భూముల్లో అక్రమంగ నిర్మిస్తున్న 5కట్టడాలను నిర్మాణాలను దేవాదాయ శాఖ అధికారులు, డిస్టిక్ట్ టాస్క్‌ఫోర్సు టీమ్ కలిసి సంయుక్తంగ దాడులు నిర్వహించి కూల్చివేయటం జరిగిందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. దీనిలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.కృష్ణ, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ప్రణీత్‌కుమార్, కె.వసంతకుమార్, జూనియర్ అసిస్టెంట్ దేవాదాయశాఖ,శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణ, ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్ సభ్యులు గిర్దావర్ డి.కుమార్, డిప్యూటీ ఇఇ ఆర్అండ్‌బి, మున్సిపల్ కమిషనర్ డి.జైతురామ్, టిపిఓ కరుణాకర్, మున్సిపల్ సిబ్బంది కలిసి పోలీసు బందోబస్తు తో విచ్చేసి పాల్గొని జెసిబితో కూల్చివేయటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జైతురామ్ పేర్కొన్నారు.

**..దేవాలయ భూముల్లో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు..కబ్జాలు**

దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని, నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టరీత్య కేసులు నమోదు చేయటం జరుగుతుందని సంబంధిత అధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ, దేవాలయ భూముల్లో కొందరు అక్రమార్కులు అక్రమ నిర్మాణాలు పలు చోట్ల కొనసాగిస్తూనే ఉన్నారు. దేవాలయ భూముల్లో స్థానికేతరులు విచ్చేసి పెద్ద ఎత్తున వందలాది గుడిసెలు, రేకుల షెల్టర్లు, కొందరు దర్జాగ పక్కా నిర్మాణాలు చేపడుతూనే ఉన్నా అధికారులకు కనిపించటం లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. దేవాలయ భూములను సర్వేనెంబర్ల వారీగ సమగ్ర విచారణ జరిపితే అక్రమాలు అక్రమ నిర్మాణాలు కనిపిస్తాయని, ప్రస్తుతం అధికారులకు పలు చోట్ల కనిపించినా కనిపించనట్లు వ్యవరిస్తున్నారని స్థానికులు పలువురు విమర్శిస్తున్నారు. గుడిసెలు, రేకులషెడ్లు,షెల్టర్లు అక్రమ నిర్మాణాలు,కబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయి. కాలనీల పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చూసిచూడనట్లు పోవటం విచిత్రంగ ఉందని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, టాస్క్‌ఫోర్సు బృందాలు పర్యటించి అక్రమాలను, కబ్జాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై పలు సార్లు మండల, జిల్లా అధికారులకు దేవాలయ భూములను కాపాడాలని స్థానిక నాయకులు కలిసి ఫిర్యాదులు కూడ చేయటం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. పలు చోట్ల జరుగుతున్న గోదాముల, గుడిసెలు, రేకుల షెల్టర్లను అక్రమ నిర్మాణాలను కూల్చివేయటానికి సంబంధిత అధికారులు రంగంలోకి దిగి వాటిని అరికట్టి దేవాలయ భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు. దేవరయాంజాల్‌లో దేవాలయ భూముల్లో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు, గుడిసెలు, రేకులతో పలు చోట్ల షెల్టర్లు అక్రమంగా వేస్తూ పలు చోట్ల కబ్జాలు, నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని పలువురు సూచిస్తున్నారు. దేవాలయ భూములు పెద్ద ఎత్తున కబ్జాలకు గురవుతుంటే కొన్ని చోట్లనే అధికారులు నామమాత్రంగ కూల్చివేస్తూ ఉండటం జరుగుతుందని స్థానికంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా అధికారులు దేవాదాయ,రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు చెందిన అధికారులు దాడులు నిర్వహించి ఆ భూములను కాపాడాలని, కబ్జాలను అరికట్టాలని కోరుతున్నారు.

# ఎవరి రాజకీయాలకు అదిరేది లేదు... బెదిరేది లేదు

**- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లిశంకర్**



నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, జనవరి 11, (ప్రభాతవార్త) :**
రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అవలంభిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని, వారి నాటకాలు అందరికి తెలిసేలా కాంగ్రెస్ పార్టీ త్వరలోనే బట్టబయలు చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం కేశంపేట మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని, వారీ బూటకం నాటకాలను కట్టి పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారని ఆయన అన్నారు. నియోకవర్గంలో దౌర్జన్యాలు, దుర్మార్గాలు ఎక్కువవుతున్నాయని, ఎవరి రాజకీయాలకు అదిరేది లేదు... బేదిరేది లేదు... అని ఆయన హెచ్చరించారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి అవసరం ఉన్న ముందుండి పోరాడుతామని, కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అగడాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల పెద్దలు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ షర్మిలమ్మకు మద్దతు తెలపాలి




**తలకొండపల్లి జనవరి 11ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని గౌరిపల్లి ఖానాపూర్ గ్రామాలలో కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డి వైఆర్ఆర్ తెలంగాణ పార్టీనీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో రాజశేఖర్ రెడ్డి చేసిన మంచి పనులను గుర్తుచేస్తూ మళ్లీ అలాంటి సంక్షేమ పథకాలు రావాలంటే షర్మిలమ్మ రావాలనీ తెలంగాణ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలపడాలని షర్మిలమ్మకు మద్దతు తెలిపాలని గ్రామస్థులను కోరారు.

## వేదామృతం పేరుపై అభ్యంతరమెందుకు....?

**శంకర్‌పల్లి, జనవరి 11, ప్రభాతవార్త :**
ప్రకృతి పానీయమైన నీరాకు వేదామృతం అని పేరు పెడితే కించపరిచినట్టు ఎలా అవుతుందని శంకర్‌పల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు సట్టగల సత్యనారాయణ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. కల్లు, నీరా ఆయుర్వేదానికి చెందిన వనే వాస్తవాన్ని బ్రాహ్మణ సంఘాలు గుర్తించాలని కోరారు. లక్షలాధి మంది గీత వృత్తి మీద ఆధారపడిన విషయాన్ని కొన్ని బ్రాహ్మణ సంఘాలు గుర్తించకుండా వితండవాదానికి దిగడం ఎంతవరకు సమంజసమని అని నిలదీశారు. ప్రకృతి సిద్ధంగా తాటి, ఈత చెట్ల నుంచి తీసే స్వచ్ఛమైన పానీయాన్ని సీసాలు, ప్యాకెట్లలో విక్రయించే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం వేదామృతం పేరు పెట్టిందన్నారు. దేవుళ్ల పేరుతో లిక్కర్ షాపులు, హోటళ్లు, లాడ్జీలు, చివరికి క్లబ్‌లు ఉన్నాయని, వాటిపై లేని అభ్యంతరం నీరాపై ఎందుకన్నారు.

## పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**శంకర్‌పల్లి, జనవరి 11, ప్రభాతవార్త :**
పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మన్మోహన్‌సింగ్, పండిత్‌రావులు తెలిపారు. ఈసందర్భంగా శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలేకి ప్రతి నెల ఒక బీసీ సంఘంచే పూలమాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ బుధవారం సిక్లీ గర్ సిగ్గులచే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాస్, రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

**13న జిపిడిపి పైన మండల కేంద్రంలో అవగాహన సదస్సు**

**కందుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:** జిపిడిపి యాక్షన్‌ప్లాన్ 2023-24 పైన అవగాహనా సమావేశం ఈనెల 13 వ తేదీన ఏర్పాటు చేయడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి వెంకట్రాములు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి మంద జ్యోతి అద్యక్షతన మద్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశానికి మండలంలోని సమస్త గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, జెడ్పిటిసి సభ్యులు పిఏసిఎస్ చేర్మెన్, ఎఎంసి చేర్మెన్, జిల్లా గ్రంధాలయ సంస్థ చేర్మెన్ తో పాటు సంబందిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేస్తున్న చైర్‌పర్సన్

**శంకర్‌పల్లి, జనవరి 11, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కార్యాలయ ఆవరణలో బుధవారం 50మంది పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుస్తులను చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డిలు కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశామన్నారు. ప్రతి యేడాది సంక్రాంతి పండుగ పురస్కరించుకుని వీటిని అందజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, కౌన్సిలర్లు శ్రీనాథ్‌గౌడ్, చంద్రమౌళి, శ్వేతాపాండురంగారెడ్డి, రాధాబాలకృష్ణ తదితరులు ఉన్నారు.

**41వ వార్షికోత్సవం వైజ్ఞానిక కార్యక్రమం**

**శంకర్‌పల్లి, జనవరి 11, ప్రభాతవార్త :** శ్రీనిర్భయానంద చింతకింది గురువు బుచ్చయ్య 41వ వార్షికోత్సవం వైజ్ఞానిక వేదాంత మహాసభ శంకర్‌పల్లి మండలం సంకేపల్లి గ్రామంలో నిర్వహించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న జెడ్పీటిసి జంగారెడ్డి

**కందుకూరు, జనవరి 11, ప్రభాతవార్త:**
సిఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరంలాంటిదని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పులిమామిడి, అకులమైలారం గ్రామాలకు చెందిన సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుతుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని దేశ ప్రజలు కేసిఆర్ వైపు చూస్తున్నారని దేశానికి నూతన శక్తిని ప్రజలకు మంచి పాలన అందించాలనే అశయంతో కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అవతరించిందన్నారు. ఇది జాతీయ పార్టీగా ఎదిగి దేశప్రజలకు సుపరిపాలన అందిస్తుందని పేర్కోన్నారు. ఈ సందర్బంగా సిఎంఆర్ఎఫ్ చెక్కులను వి యాదమ్మ, పోల్కం కొమరయ్య, కాకి శ్యామలమ్మలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండు, మాదాపురం సర్పంచ్ మంద సాయిలు, బిఆర్ఎస్ నాయకులు గొరిగె రాజు, నందీశ్వర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ

**-చైర్మన్ చంద్రారెడ్డి**



**నాగారం జనవరి11,ప్రభాతవార్త :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ.వార్డు సాయి శ్రీనివాస్ నగర్ కాలనీ మున్సిపల్ నిధుల నుండి 5లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల వాడుకలోకి రోడునడ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,స్థానిక కౌన్సిలర్ అన్నం రాజు లావణ్య శ్రీనివాస్,కాలనీ ప్రెసిడెంట్ వెంకట్రాముడు,కాలనీ వాసులు శంకర్,దీన్ రాజ్,శ్రీహరి,ఎల్లయ్య,కాలనీ వాసులు,పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి : రాహుల్ రెడ్డి



**నాగారం జనవరి11,ప్రభాతవార్త :**
సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాగారం మున్సిపల్ బిఆర్ఎస్ యువ నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు రవీంద్రనగర్ కాలనీ రోడ్ నెంబర్ 2లో ప్రజల విద్యుత్ సమస్యను గమనించిన యువ నాయకుడు తమ సొంత ఖర్చుతో రెండు విద్యుత్ పోల్స్‌ను త్రీఫేస్ కరెంటు తీగలను ఏర్పాటు చేశారు. నూతనంగా విద్యుత్ స్తంబాలను స్ట్రీట్ లైట్ వైర్‌ను వేయించిన కౌకుంట్ల రాహుల్ రెడ్డికి కాలనీవాసులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):** ఈ నెల 13,14వ తేదిలలో జరగనున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్‌యూటిఎఫ్ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతరం పని చేస్తుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా 5వ రాష్ట్ర మహాసభలను రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో గల బీఎంఆర్ సార్థ అన్వేష్షన్ హాల్ నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ఈ మహసభలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆర్థిక సాయం**

**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన భరత్ ఇటివలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి,ఉప సర్పంచ్ హైమావతి రమేష్,దశరథ,వెంకటయ్య,యువకులు ఫౌండేషన్ సభ్యులు,పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**తలకొండపల్లి జనవరి11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నపిల్లలకు ఐసిడిఎసన సూపర్‌వైజర్ మమత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మూడు సంవత్సరాలు కంప్లిట్ అయిన పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్‌లో జాయిన్ చేసుకునే ముందు అక్షరాభ్యాసం చేసి పిల్లలను చేర్పించుకోవడం జరుగుతుందని తెలిపారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఈ వయస్సు చాలా కీలకమైందని ఇలాంటి ఒత్తిడి లేకుండా ఆటపాటల ద్వారా విద్యను నేర్పిస్తామని తెలిపారు. తల్లులు అందరూ కూడా పిల్లల్ని అంగన్‌వాడీకి పంపించడం ద్వారా విద్యకు మొదటి అడుగు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అంతుల్ శమంత,పిల్లలు, తల్లులు,పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుదవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పంపిణీ చేశారు. మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన కన్న యాదమ్మకు రూ. 28వేలు, కన్న నాగరాజుకు రూ. 30వేలు, రామస్వామికి రూ.24వేలు, వనంపల్లి గ్రామానికి చెందిన నవ్యకు రూ.60వేలు, పీర్జాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులుకు రూ.60వేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**యువతకు ఉపాధి కల్పన అవసరం : హోంమంత్రి మహాముద్‌ఆలీ**

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 11,(ప్రభాతవార్త):**
యువతకు ఉపాధిని కల్పించడం ఎంతో అవసరమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహాముద్‌ఆలీ అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహడ్‌లో నూతనంగ ఏర్పాటు చేసిన సూపర్ జిన్నింగ్ కాటన్ మిల్లును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడం పట్ల ఆయన నిర్వహాకులను అభినందించారు. కాటన్ మిల్ సేవలను విస్తరింపజేసి ఇతరులకు ఆదర్శంగా నిలువాలని ఆయన కోరారు. ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాటన్ మిల్ నిర్వహాకులు మచ్చ సుధాకర్‌రావు,మహ్మద్ ఎక్బాల్, నాయకులు పాల్గొన్నారు.



కాటన్ మిల్‌ను ప్రారంబిస్తున్న హోంశాఖ మంత్రి మహాముద్‌ఆలీ

